# 6

# తమకు తగని ప్రవర్తనను మానుకొనవలసిన అవసరమున్న ఓ సంఘము

## (1 కొరింథీయులకు 6:1-20)

అమెరికా సైన్యములో ఒక అధికారి తన యొక్క హోదాకు సరిపడని అక్రమమైన పని ఏదైన చేసినట్లైయితే అతడు "తగని పనిచేసినందుకు" అపరాధిగా గుర్తించబడతాడు. అటువంటి "తగని" ప్రవర్తన సైనికుని యొక్క యూనిఫార్మ్ హోదా మరియు దేశానికి గల గౌరవానికి భంగము కలిగించును.

అయితే క్రైస్తవులందరు కూడ దేవుని సైన్యములో సైనికులు. మనము క్రైస్తవులమవ్వగానే ప్రభువుకొరకు పోరాడటానికి ఏర్పాటుచేయబడినవారము. సైనికులముగా, మనము నీతి సూత్రాలకు తగినట్టుగా జీవించాలని కోరబడినాము. అలాగు చేయకుండినట్లైయితే, మనము ఒక క్రైస్తవునిగా తమకు తగిన ప్రవర్తనను బట్టి అపరాధిగా ఎంచబడుదుము.

కొరింథీలో ఉన్న సమస్య ఏమనగా, అక్కడున్న సభ్యులు తమ క్రైస్తవ్యానికి మచ్చుతెచ్చు క్రైస్తవులు తమకు తగని అనేక పాపములలో పాలుపంచుకొనిరి. 6వ అధ్యాయములో పౌలు వారు పాపపూరితమైన ప్రవర్తనలో చిక్కుకుపోవుటను గూర్చిన చింతను వ్యక్తపరిచాడు. క్రైస్తవ అనుచరులకు అనుకూలము కాని పనులలో చేరకూడదని పౌలు వారిని హెచ్చరించాడు.[1]

### సహోదరునిపై న్యాయస్థానమునకు వెళ్ళుట

పౌలు ఈ విధముగా చెప్పుచూ ప్రారంభించాడు:

> మీలో ఒకనికి మరియొకనిమీద వ్యాజ్యెమున్నప్పుడు వాడు పరిశుద్ధుల యెదుట గాక అనీతిమంతులయెదుట వ్యాజ్యెమాడుటకు తెగించుచున్నాడా? పరిశుద్ధులు లోకమునకు తీర్పుతీర్చుదురని మీరెరుగరా? మీవలన లోకమునకు తీర్పు జరుగవలసి యుండగా, మిక్కిలి అల్పమైన సంగతులను గూర్చి తీర్పు తీర్చుటకు మీకు యోగ్యత లేదా? మనము దేవదూతలకు తీర్పు తీర్చుదుమని యెరుగరా? ఈ జీవన సంబంధమైన సంగతులను గూర్చి మరి ముఖ్యముగా తీర్పు తీర్చవచ్చును గదా? కాబట్టి యీ జీవన సంబంధమైన వ్యాజ్యెములు మీకు కలిగినయెడల వాటిని తీర్చుటకు సంఘములో తృణీకరింపబడినవారిని కూర్చుండబెట్టుదురా? మీకు సిగ్గు రావలెనని చెప్పుచున్నాను. ఏమి? తన సహోదరుల మధ్యను వ్యాజ్యెము తీర్చగల బుద్ధిమంతుడు మీలో ఒకడైనను లేడా? అయితే సహోదరుడు సహోదరునిమీద వ్యాజ్యెమాడుచున్నాడు, మరి అవిశ్వాసుల యెదటనే వ్యాజ్యెమాడుతున్నాడు. ఒకనిమీద ఒకడు వ్యాజ్యెమాడుట మీలో ఇప్పటికే కేవలము లోపము. అంతకంటె అన్యాయము సహించుట మేలు కాదా? దానికంటె మీ సొత్తుల నపహకరింపబడనిచ్చుట మేలు కాదా? అయితే మీరే అన్యాయము చేయుచున్నారు, అపహరించుచున్నారు, మీ సహోదరులకు యీలాగు చేయుచున్నారు (6:1–8).

“ఒక సహోదరునికి వ్యతిరేకముగా” చట్టమును ఆశ్రయించుట మీరు కుటుంబ సభ్యులై యుండి ఒకరి పట్ల ఒకరు అమర్యాదగా అన్యాయముగా ప్రవర్తించుటయే అని పౌలు చెప్పుచున్నాడు. మీరు ఒక కుటుంబమైయున్నారు. కాబట్టి ఆ విధముగా అనగా: “అవిశ్వాసుల[2] యెదుటనే వ్యాజ్యమాడుచున్నాడు, ఒకనిమీద ఒకడు వ్యాజ్యమాడుట మీలో యిప్పటికే లోపము” (6:6).

ఒకడు ఎందుకు సహోదరునికి వ్యతిరేకముగా చట్టము వద్దకు వెళ్ళకూడదు. పౌలు దానికి గల ప్రత్యేక కారణాలు తెలియజేసాడు.

*సంఘము అవమానపరచబడును.* సహోదరులు ఒకనికి వ్యతిరేకముగా ఒకరు చట్టమును ఆశ్రయించడమనేది “సిగ్గు” అని పౌలు అన్నప్పుడు సంఘము అవమానపరచబడుచున్నది అని ఆయన భావించుచున్నాడు (6:5, 6). క్రైస్తవుల మధ్యగల చట్టపరమైన వ్యాజ్యములు సంఘమునకు వెలుపల వారు సంఘమును పరిహాసము చేయుటకు అవకాశమిచ్చుచున్నాయి.

*సంఘ సభ్యులు వ్యాజ్యెములను తీర్చుటకు యోగ్యమైనవారు.* ఒకడు తన సహోదరునికి వ్యతిరేకముగా కోర్టుకు వెళ్ళకూడదు. ఎందుకనగా సంఘ సభ్యులు తమ మధ్యగల వ్యాజ్యెములను వారే తీర్చుకొనగల యోగ్యత కలిగినవారు కాబట్టి వారు అన్యజనులైన న్యాయాధిపతుల యొద్దకు వెళ్ళరాదు అని పౌలు చెప్పుచున్నాడు. సహోదరులు అన్యజనుని లేదా అవిశ్వాసిని తీర్పు తీర్చువానిగా చేసుకొనకుండునట్టు సంఘములో ఉన్న వారిలో ఒకరిని ఏర్పరచుకొనవలెను (6:1). పరిశుద్ధులు అటువంటి తీర్పుతీర్చ యోగ్యులు. ఒకానొక రోజు పరిశుద్ధులు లోకమునకును మరియు దూతలకును తీర్పుతీర్చుదురు (6:2, 3). వారికి నియమించిన పనులతో పోల్చినట్లైయితే, ఈ జీవితములో భౌతికమైనవాటిని గూర్చిన ప్రశ్నలు స్వల్పమైనవి.[3]

సంఘ సభ్యులు ఒకరిపట్ల ఒకరు చట్టపరమైన చర్యలు తీసుకొనుచున్నారు కాబట్టి అది సంఘమునకు అవమానకరము; న్యాయ స్థానమునకు వెళ్ళుటకు బదులు మనము మన డబ్బును పోగొట్టుకొనుటకు అంగీకరించవలెను. మేము కలిసి కొనసాగలేము అని బహిరంగపరచకూడదు (6:7); క్రైస్తవులమైన మనము మన ప్రేమను బట్టి గుర్తించబడాలి (యోహాను 13:35).

8వ వచనము ఇంకొక ఆలోచనను చేకూర్చుచున్నది: సంఘములో ఎవరో ఒకరు ఇంకొకరిని మోసము చేయుటకు ప్రయత్నించిరి లేదా ప్రయత్నించుచున్నారు. కాబట్టి చట్ట పరమైన వ్యాజ్యెములను జ్ఞాపకము చేయుట జరిగింది. ఇది ఖచ్చితముగా తప్పు మరియు పౌలు “లోభులైనవారు” (6:10) పరలోకములో ప్రవేశించరు అనే వాస్తవమును మాట్లడుటకు మూలమైయుండవచ్చు.

ఈ వాక్యభాగములోని పౌలు యొక్క బోధను మనమెట్లు అన్వయించగలము? ఈ క్రిందన గుర్తించుకొనవలసిన మూడు ఆచారయోగ్యమైన సత్యములు లేదా వాస్తవాలు కలవు:

మొదటిది, క్రైస్తవులనేవారు ఒకరికి వ్యతిరేకముగా మరియొకరు చట్టమును ఆశ్రయించుటను మానుకొనవలెను. సంఘములో మన మధ్య ఏవైనా వివాధాలు ఉంటే వాటిని పరిష్కరించుకోటానికి మనము సంఘములో ఎవరినో ఒకరి సహాయము పొందాలి అనే పౌలు యొక్క హెచ్చరికలను మనము తీవ్రముగా పరిగణించవలెను. సంఘములో

సహోదరులు ఒకరితో ఒకరు విభేదించినప్పుడు ఖచ్చితముగా సంఘములో ఎవరో ఒకరు న్యాయమైన తీర్పు తీర్చవలెను.

రెండవదిగా, ఒకరిపై ఒకరు చట్టపరమైన వ్యాజ్యేములు చేయకుండునట్లుగా క్రైస్తవులు, "అన్యాయము చేయువారు, అపహరించువారు" కాకుండునట్లు జాగ్రత్తగా ఉండవలెను (8 వచనం). సహోదరులతో మనము ఎల్లప్పుడు సరియైన వాటినే, నిజాయితీగలవాటినే చేయవలెను.

మూడవదిగా, క్రైస్తవులకు వ్యాపార వ్యవహారాలలో కోల్పోయిన డబ్బుకంటే కొన్ని విషయాలు చాలా ప్రాముఖ్యమైనవి. క్రీస్తునందు మన సహోదరులలో మనకు గల సంబంధాలు డబ్బుకంటే చాలా ప్రాముఖ్యమైనవి. అలాగే, సంఘము యొక్క గౌరవము, క్రీస్తు శరీరము చాలా ప్రాముఖ్యమైనది. ఎవరైతే తమ "హక్కులపై" – వారికి అచ్చివున్న డబ్బును తెచ్చుకొనుట – ప్రభువు సంఘము యొక్క పేరును పనంగా పెట్టువారు విలువలను చుట్టివేయుచున్నారు.

ఒకడు సహోదరునికి వ్యతిరేకముగా చట్టమును సమీపించడము లేదా అన్యాయము చేయుట అనేది దేవుని యొక్క బిడ్డలకు సరియైనదికాదనే సత్యమును మనము తప్పక గుర్తుంచుకొనవలెను. అటువంటి ప్రవర్తన ఒకనిని క్రైస్తవునిగా కాకుండా చేయును, లేదా అట్టిది అతనికి తగినదికాదు.

## అవినీతి ప్రవర్తనలో కొనసాగుట

తరువాత పౌలు అన్యాయస్థులైనవారిని గూర్చిన సమస్యను వేరువేరు కోణాలలో వివరించాడు (6:9–11). ఫలితముగా, "విగ్రహారాధికుల గుణలక్షణములను వ్యక్తపరచే అన్యాయమైన వైఖరిని – క్రైస్తవులైయుండి పాపమునుండి కడుగబడి, పరిశుద్ధపరచబడి, నీతిమంతులుగా చేయబడిన మీపట్ల అమర్యాదగా నడుచుకొనుటలో కనబడుచున్నది అని పౌలు చెప్పుచున్నాడు. మీకు దేవుని యొక్క రక్షణ కృప తెలుసును కాబట్టి మీరు ఏమైయుండవలసిన వారైయున్నారో అలా కాకున్నారు కాబట్టి మీరు ఒక నూతన ప్రజగా వ్యవహరించవలెను, మీలో కలిగిన మార్పు మార్పుచెందిన మీ వ్యవహార శైలిలో కనిపించనివ్వుడి."

### "అన్యాయస్థులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు!"

"అన్యాయస్థులైనవారు" (*adikos*[4]) "దేవుని రాజ్యమును" (6:9) స్వతంత్రించుకొనరు అని నిశ్చయముగా చెప్పుచూ, పౌలు లేఖ యొక్క ఈ భాగాన్ని ప్రారంభించాడు. వేరొక మాటలలో చెప్పాలంటే వారు పరలోమునకు వెళ్ళరు. ఈ స్థానములో పౌలు ఎందుకు ఈ హెచ్చరికను ఉంచియున్నాడు? బహుశ ఆయన అనేకమైన కారణాలు కలిగియుండచ్చు: (1) కొరింథీయులు ఒకరికొకరు "అన్యాయము చేయుచున్నారనియు మరియు అపహరించుచున్నారని" ఆయన చెప్పాడు (6:8). (2) వ్యభిచారము చేసిన సహోదరులతో సాంగత్యము చేయకుడని ఆయన ఇంతకు ముందే చెప్పాడు, మరియు ఆ పాపము పట్ల వారి యొక్క వైఖరిని ఆయన గద్దించాడు (5 అధ్యాయం). (3) వ్యభిచారమనే పాపమును ఆయన ఇంకా యుక్తిగా గద్దిస్తూ కొనసాగెను. (4) ఈ వాక్యభాగములలో జ్ఞాపకము చేయబడిన పాపము విషయములో వారు అపరాధులైయున్నారు కాబట్టి, వారు తమ పాత పాపపూరిత

జీవితాలతట్టు తిరుగుటకు ప్రేరేపించబడియుండవచ్చు. ఈ కారణాలన్నింటినిబట్టి వారు అన్యాయమైన వ్యవహార శైలి లేదా జీవన విధానమునుబట్టి కలుగు ఫలితమును గురించి వారు గద్దించబడాలి.

**"కొన్ని ప్రత్యేకమైన పాపములను ఎత్తిచూపుదాము!"**

తరువాత, పౌలు, అన్యాయస్థులను పరలోకమునకు వెలుపల ఉంచు పాపములను, లేదా వారిని నిత్య నరకానికి పంపు పాపములను కొన్నింటిని తెలియజేసెను. "జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనము గలవారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను" (6:9, 10) పరలోకమునకు వెళ్ళరని పౌలు వ్రాశాడు. క్రైస్తవులు అటువంటి ప్రవర్తనను తొలగించుకొనుటకు పై వాస్తవమనేది ఒక శక్తివంతమైన ప్రేరకము!

తరువాత ఆయన "మీలో కొందరు అట్టివారైయున్నారని ..." (6:11) చెప్పాడు. అటువంటివారు రక్షించబడతారా? వ్యభిచారులు, దొంగలు, త్రాగుబోతులు, మరియు స్వయం సంపర్కులు పరలోకమునకు వెళ్ళగలరా? దేవుని యొక్క కృప లేదా క్రీస్తు చిందించిన రక్తము అటువంటి ఘోరపాపములను రక్షించునంత శక్తిగలదా లేదా చాలునా అనుదాని గూర్చిన ప్రశ్నను మనమెప్పుడైనా కలిగియున్నామా? ఈ వాక్యము ఆ ప్రశ్నల వల్ల ఎల్లప్పుడు సరిపోవునంత సమాధానము అందించుచున్నది. ఆ సమాధానమేమంటే "అవును!" యేసు రక్తము, దేవుని కృప ఈ ఘోరమైన పాపులను సహితము రక్షించగలదు.

**"దేవుడు, 'మిమ్ములను,' 'కడిగి,' 'పరిశుద్ధపరచి,' మరియు 'నీతిమంతులుగా' తీర్చెను!"**

కొరింథీయులు రక్షించబడినట్లే నేడు పాపులు కూడా అదేవిధముగా రక్షించబడుదురు. "ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (6:11) అని పౌలు అన్నాడు. ఘోరమైన పాపులు కూడా కడుగబడుటచేత, మరియు పరిశుద్ధపరచబడి, నీతిమంతులుగా తీర్చబడుటద్వారా రక్షించబడుదురు. కొరింథీ సంఘములో ఉన్న వారు క్రీస్తునందు విశ్వసించి, పాపములను ఒప్పుకొన్న తరువాత పాపక్షమాపణకొరకు బాప్తిస్మము తీసుకున్నప్పుడు గొఱ్ఱె పిల్ల యొక్క రక్తములో కడుగబడుచున్నారు (అపొస్తలుల కార్యములు 18:8; 22:16; ఎఫెసీయులకు 5:26). వారు కడగబడి పరిశుద్ధపరచబడి ప్రభువు కొరకు ప్రత్యేకపరచబడినప్పుడు, వారు పరిశుద్ధులుగా చేయబడుచున్నారు. అదే సమయములో వారు నీతిమంతులుగా చేయబడుచున్నారు లేదా దేవునికి అనుకూలమైన వారిగా చేయబడుచున్నారు.

పౌలు ఎందుకు వారేమైయున్నారో జ్ఞాపకం చేసాడు? ఆయన, వారిని పరలోకమునుండి దూరముచేయు అన్యాయకరమైన ప్రవర్తనను తొలగించుకొనుటకు ప్రోత్సాహం అందించాలనుకుంటున్నాడు అనుటలో సందేహము లేదు. అంతేకాక, వారిని క్రైస్తవులను కాకుండ చేయు ప్రవర్తన విడిచిపెట్టాలని కోరుకొన్నాడు; కాబట్టి ఆయనవారి యొక్క పూర్వస్థితిని జ్ఞాపకము చేయుచున్నాడు. వారు ఇప్పుడు అటువంటి వారైలేరు అని చెప్పుటకు పౌలు మీలో కొందరు అట్టివారైయున్నారని భూతమానకాలములో మాట్లాడుతున్నాడు. క్రీస్తు రక్తములో కడుగబడినవారుగా పరిశుద్ధపరచబడినవారుగా మరియు నీతిమంతులైన ప్రజలగా

న్యాయమైన జీవితమును జీవించమని పౌలు వారిని ప్రోత్సహించుచున్నాడు.

ఒకప్పుడు వారేమైయున్నారో, మరియు ఇప్పుడు వారు ఏమైయున్నారో పరిగణనలోనికి తీసుకుంటూ న్యాయమైన నీతియుక్తమైన జీవితమును జీవించడానికి ఈ సహోదరులు ప్రోత్సహించబడ్డారు. అదేవిధముగా ఒకప్పుడు మనమేమైయున్నామో ఆ జ్ఞాపకాలు ఇప్పుడేమైయున్నాయో ఆ ఆలోచనలకు విరుద్ధమైనవి. అవి ఇప్పుడు న్యాయమైనవి చేయుటకు, పాపము చేయుటను మానునట్లు మనలను ప్రేరేపించవలెను.

## వ్యభిచారము చేయుట

క్రైస్తవులు మానుకొనవలసిన భక్తిహీనమైన మరియు దేవునికి వ్యతిరేకమైన క్రియలను గూర్చి చెప్పవలసినది 1 కొరింథీయులకు 6:12-20లో ఇంకా ఎంతో కలదు. "వ్యభిచారము చేయుట, వ్యభిచార పాపమువలన అపరాధియగుట అనునది మీరు ఏమైయున్నారో - అనగా ప్రభువారైయున్నారు - మీ దేహము ఆయనకు చెందినది కాబట్టి" అది మీరు ఆయనను అగౌరవపరచుటయే అని పౌలు అనుకున్నాడు.

9 మరియు 10వ వచనములో పౌలు జ్ఞాపకము చేసిన పాపముల జాబితాలో ఆయన మిగిలిన ఆధ్యాయమంతయు, వ్యభిచారము లేదా జారత్వము పై దృష్టిసారించాడు. ఎందుకు? బహుశ కొరింథీ పట్టణములో లైంగిక దురాచారము అనేది ఒక పెద్ద సమస్యయైయుండవచ్చు. ఇట్టిది సంఘములో వ్యభిచారమనే పాపములో అపరాధిగా ఎంచబడిన దానియొక్క వ్యవహార శైలి మరియు అట్టి మనుష్యుని పట్ల సంఘము యొక్క వైఖరి స్పష్టముగా కనిపించుచున్నది (5వ అద్యాయము). సంఘ సభ్యులు వారు ఒకప్పుడు అపరాధులైన ప్రతి పాపమునుండి విముక్తి పొందవలెను; కానీ పౌలు ఇక్కడ ప్రత్యేకముగా, "జారత్వమునుండి దూరముగా పారిపోవుడి" (6:18) అని సహోదరులను బ్రతిమలాడుచుండెను.

### అభ్యంతరములకు సమాధానములు

"జారత్వమునుండి దూరముగా పారిపోవుడి" అని చెప్పుటకు ముందు పౌలు తన యొక్క ఆలోచనకు కొంత వ్యతిరేకత వస్తుంది అని ఆశించాడు. ఆయన మూడు మాటలు చెప్పిన తరువాత వారి మాటలకు స్పందించెను; ఆయన చెప్పిన మాటలు తన యొక్క అభిప్రాయాన్ని ప్రతిబింబింపవు కానీ; వ్యభిచారము చేయుట "సరియైనదే" అని చెప్పుకొనువారియొక్క ఆలోచనలు అయియుండవచ్చు. అది కొటేషన్ గుర్తుల మధ్య ఉంచవలసినవైయున్నవి.[7] పౌలు అట్టి వ్యభిచారుల యొక్క ఆలోచనలకు లేదా తనను వ్యతిరేకించువారి యొక్క ఆలోచనలను ఖండించునట్లుగా పౌలు మాట్లాడెను.[6]

*మొదటిగా, వ్యభిచారము చేయుట వారి యొక్క హక్కు అనుకొని నమ్ముచున్నారు, "అన్నింటియందు నాకు స్వాతంత్ర్యము కలదు" అని చెప్పుచున్నారు (6:12ఎ).* ప్రాథమికముగా వారు చెప్పుచున్నదేమనగా "నేను కావలనుకుంటే వ్యభిచారము చేయవచ్చు"[7] అని అర్థమిచ్చుచున్నారు. అయితే దానికి పౌలు యొక్క సమాధానము: "అన్ని ఉపయోగకరమైనవి కావు, పాపపూరితమైన అలవాట్లు న్యాయమైనవి మరియు చట్టబద్ధమైనవైననూ, అవి ఉపయోగకరమైనవి కాకపోవచ్చు."

*రెండవదిగా, ఆయన చెప్పిన మాటను మరొకసారి తెలియజేసాడు: "అన్నింటియందు*

*నాకు స్వాతంత్ర్యము కలదు"* (6:12బి). ఏదైనా ఒకటి నాకు చట్టబద్ధమైనప్పటికి, నేను దానికి దాసుడను కాను. వాస్తవముగా, పాపమనేది పాపులను దాసులనుగా, బానిసలుగా చేసుకొనును. వ్యభిచారమనే పాపము ఖచ్చితముగా అట్టి పాపము చేసినవాడిని దాసునిగా లేదా బానిసగా చేసుకొనును.

*మూడవదిగా, "భోజనపదార్థములు కడుపునకును, కడుపు భోజన పదార్థములకును నియమించబడినవని" దుర్నీతిపరులు వాదించుచున్నారు (6:13).* ఈ మాట కొన్ని భోజన పదార్థాలను తినకుండుటను గూర్చిన సమస్యకు సంబంధించినదైయుండగా (8–10 అధ్యాయాలు), అయితే ఈ మాట "దేవుడు మనకు నచ్చేటట్లు ఉపయోగించుకొనడానికి మన దేహాలను ఇచ్చాడు" అని వాదించడానికి ఉపయోగించినట్లుగా ఉంది. మరియు వాటిని మన లైంగిక వాంఛలకొరకు ఉపయోగించినా కూడ తప్పు లేదు అన్నట్లుగా కూడ ఉపయోగించినట్లు ఉంది. అయితే పౌలు సమాధానమిస్తూ, దేవుడు దానిని వాటిని నాశనము చేయును. దేహము జారత్వమునిమిత్తము కాదు గాని, ప్రభువు నిమిత్తమే; ప్రభువు దేహము నిమిత్తమే (6:13బి, 14).

**వ్యభిచారమును తొలగించుటకు గల కారణాలు**

మనము ప్రభువునకు చెందినవారము కాబట్టి మన దేహములను మనకు నచ్చినట్లు ఉపయోగించుకొనుటకును అనుమతి లేదు. ఖచ్చితముగా, మనము వాటిని వ్యభిచారము నిమిత్తము ఉపయోగించరాదు అని పౌలు హెచ్చరించాడు (6:15–20). క్రైస్తవుడనేవాడు క్రీస్తుకు చెందినవాడు కాబట్టి అతడు ఒక వ్యభిచారిణి లేదా వేశ్యతో లైంగిక సంబంధమును కలిగియుండడమనేది తప్పు. క్రీస్తు శరీములోని భాగము వేశ్యతో గడుపుట ఖచ్చితముగా క్రైస్తవునికి తగని క్రియ!

ఫలితముగా, పౌలు మూడు ప్రశ్నలను అడుగుతూ తన పాఠకులతో వాదించెను: (1) క్రీస్తు యొక్క అవయవములను తీసుకొని వేశ్యయొక్క అవయవములుగా చేయగలడు (6:15)? కాదు! వాస్తవానికి క్రైస్తవుడు తననూ క్రీస్తులో కలిసికొనినప్పుడు వారు ఏకాత్మయైయున్నారు కాబట్టి అట్టివాడు ఎవడైనా వ్యభిచారము చేయుటకు తన దేహమును వేశ్యతో కలపినప్పుడు అట్టి పాపమునుబట్టి అతడు అపరాధియగుచున్నాడు (6:16, 17). (2) మన సొంత దేహములకు వ్యతిరేకముగా పాపము చేయుట తగునా? కాదు. మన దేహములు ప్రభువునకు చెందినవి కాబట్టి వ్యభిచారము చేయుటయనేది ప్రభువునకు వ్యతిరేకమైన పాపమును అలా మన సొంత దేహములకు కూడ వ్యతిరేకమైనదై ఉంది (6:18). (3) దేవుడు నివసించు ప్రదేశము, దేవుని యొక్క మందిరమును పాపము చేయుటకు ఉపయోగించుట తగునా? కాదు. మన దేహములు ప్రభువునకు చెందినవి కాబట్టి, దానిలో పరిశుద్ధాత్ముడు నివసించుచున్నాడు (6:19) కాబట్టి. అయితే, ఖచ్చితముగా మనము "జారత్వమునుండి దూరముగా పారిపోవలెను."[8]

ఈ అతిప్రసిద్ధమైన మాటలతో పౌలు అధ్యాయమును ముగించాడు: "మీరు మీ సొత్తు కారు. విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి."[9] మనలను విమోచించుటకు క్రీస్తు చెల్లించిన విలువ లేదా మూల్యం మన పాపముల కొరకు చిందించబడిన తన రక్తము (1 పేతురు 1:18, 19). అందునుబట్టి మనము మన దేహమును దేవునిని మహిమ పరచుటకు ఉపయోగించవలెను. మనము అలాగు చేసినట్లైతే, మనము

క్రైస్తవులకు తగినట్టి ప్రవర్తన లేదా క్రియలయందు నిమగ్నమగుదుము. అలా కాకుండా దానికి వ్యతిరేకముగా, మనము ఆత్మ నివసించు దేహములను వ్యభిచారము చేయుట ద్వారా దురుప యోగపరచుకొనినట్లైతే, మనము క్రైస్తవులము *కానట్టు* మన ప్రవర్తనయందు అపరాధులమగుదుము.

## ముగింపు

నేడు కొరింథీ పట్టణములోని సంఘముల వంటి సంఘములు దుర్నీతీతోకూడిన వాతావరణములో ఉంటున్నాయి. ప్రఖ్యాతిగాంచిన వినోదము జారత్వము లేదా వ్యభిచారమును ప్రోత్సహించుచున్నది. ప్రజలు సాధారణముగానే వ్యభిచారమును చేయుచున్నారు. పరిశుద్ధునిగా మిగిలియుండుటయనేది యెగతాళి. అటువంటి దుర్నీతిపరమైన వాతావరణములో, సంఘము ప్రతి క్రైస్తవుని విషయంలో వ్యక్తిగత పవిత్రతను అత్యంత ప్రత్యేకమైనదిగా మరియు అవసరమని చెప్పవలెను. ప్రభువు సంఘము యొక్క సభ్యులు వారు ఏమైయున్నారో – అనగా – దేవుని యొక్క కుటుంబము; వారు ఎవరైయున్నారో దానిని బట్టి – పాపులైయుండి కడుగబడి, పరిశుద్ధపరచబడిన వారైయున్నారు కాబట్టి – వారు క్రీస్తువారైయున్నారు కాబట్టి దానిని బట్టి వారు చెడ్డ క్రియలనుండి తమను తాము దూరముగా ఉంచుకొనవలెను, *అట్టివాటిని తమలోనుండి* తొలగించుకొనవలెను.

నైతిక విలువలుగల జీవితములను జీవించుట యొక్క అవసరమును ప్రత్యేకపరచి చూపుట ద్వారా సంఘము, కొరింథీ పట్టణములోగల సంఘము కలిగియున్న సమస్యలు, 5వ అధ్యాయములో వ్రాయబడినటువంటి సమస్యలు తొలగించుకొనవచ్చు. అవిశ్వాసులు, సంఘ సభ్యుల యొక్క జారత్వమునుబట్టి ఇక ఎన్నడూ సంఘమును విమర్శించరు. సంఘము దాని నమ్మకాలను, మరియు దాని పవిత్రత విషయంలో ఎంత తీవ్రమైనదిగా ఉంటుందో, ఆత్మీయ సహాయము కొరకు చాలా తీవ్రముగా వెతుకుచున్న వెలుపలివారిని అంతగా ఆకర్షించే అవకాశము కలదు.

---

సూచనలు

[1]Marion L. Soards, *1 Corinthians,* New International Biblical Commentary (Peabody, Mass.: Hendrikson Publishers, 1999), 132లో అదేవిధమైన ఆలోచన వ్యక్తపరచబడింది. [2]6:1లో అన్యాయస్థులు అనగా పరిశుద్ధపరచబడనివారు, కొరింథీయులకు విభిన్నమైనవారు. పౌలు చట్టమును మరియు న్యాయస్థానమును ఉద్దేశించి మాట్లాడుచున్నాడు. [3]సంఘములో భాగము కానివారు – విగ్రహారాధికుల యెదుట "జీవన సంబంధమైన వ్యాజ్యెములను" పరిష్కరించుటకు ప్రయత్నించుట అసంగతమైన విషయమని పౌలు 6:4లో సూచించాడు. అయితే ఏదిఏమైనప్పటికి ఈ వాక్య భాగము ఓ ప్రశ్నగా కంటే ఒక ప్రకటనగా ఉంది. బహుశ ఈ వాక్య భాగములో సంఘములోని తక్కువ ప్రభావశాలియైన వారిని గూర్చి తెలుపుచూండి యుండవచ్చు. ప్రకటన లేదా ప్రశ్నయనేది దూషించినట్లుగా ఉండి యుండవచ్చు. [4]ఇది 6:1లో ఉపయోగించబడినదియు "అనీతిమంతులు" అని తర్జుమా చేయబడిన ("అన్యాయస్థులు"; KJV) పదమునకు సరిసమానమైన గ్రీకు పదము. [5]NRSV మరియు తక్కిన ఇతర తర్జుమాలలో కొటేషన్ మార్కులో ఉపయోగించబడినాయి. [6]వ్యతిరేకించువారు లేదా ఆక్షేపించువారు పౌలు యొక్క సొంత మాటలనే ఆయనకు ప్రతిగా ఉపయోగించారు. "అన్నింటియందు నాకు స్వాతంత్ర్యము కలదుగాని ... భోజనపదార్థములు కడుపునకును కడుపు భోజన పదార్థములకును నియమించబడియున్నది" అని పౌలు వేరొక సందర్భములో చెప్పియుండవచ్చు. అలాగైనట్లైతే వారు పౌలు యొక్క మాటలను ఆ యొక్క సందర్భమునకు వెలుపల ఉపయోగించారు. [7]వారు తమ యొక్క స్వాతంత్ర్యమును గూర్చి పూర్తిగా "అన్నింటియందు నాకు స్వాతంత్ర్యము కలదు" అన్నట్లుగా ఒప్పింపబడ్డారు. అయితే వారియొక్క స్వాతంత్ర్యము వారు ప్రతివిధమైన పాపపూరితమైన పనులలో పాల్గొనుటకు

తమకు అనుమతిని ఇచ్చినట్లు తప్పుగా విశ్వసించిరి (Soards, 131). [9]పౌలు ప్రారంభములో సంఘమనేది పరిశుద్ధాత్మని యొక్క ఆలయముగా ఇక్కడ (3:16, 17) దృఢపరచినది. సంఘములోని విశ్వాసులను వివరించాడు (Coffman, 92-93). [9]ఈ వాక్యములోని సర్వనామములు బహు వచనములై యున్నాయి కాబట్టి 6:19, 2లోని "దేహము" అనునది సంఘమునకు సంబంధించిన మాటయే అని Soards నమ్మాడు. (Soards, 133-134.) అయితే బహువచనములో ఉన్న సర్వనామములనేవి, పౌలు చెప్పినది సంఘములోని ప్రతివారి పట్ల నిజమైయున్నదని ప్రత్యేకపరచుటకే అన్నట్లుగా ఉంది.